క్లుప్తంగా

పోడు పట్టాలు పంపిణీ



సొవ్వలో పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ ఈశ్వరి

డుంబ్రిగుడ: సొవ్వ పంచాయతీ చిన్నకాగువలస గ్రామంలో 12 కుటుంబాలకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం మంజూరు చేసి పోడు పట్టాలను ఎంపీపీ బాక ఈశ్వరి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనులు పోడు పట్టాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో వచ్చిన తరువాతే గిరిజనులకు పట్టాలు పంపిణి చేసి భూములపై గిరిజన రైతులకు అర్హత కల్పించారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షుడు గణపతి, సర్పంచ్ సాయిత, తహసీల్దార్ నాగమ్మ, నాయకులు రాంప్రసాద్, నర్సింగరావు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయమందిస్తున్న సచివాలయ సిబ్బంది

చింతపల్లిరూరల్: అన్నవరంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో మృతి చెందిన చిన్నారి నిత్య కుటుంబానికి గురువారం అన్నవరం సచివాలయ సిబ్బంది రూ.10వేలు ఆర్థిక సాయమందించారు. ఈ సందర్భంగా నిత్య తల్లి దండ్రులను ఓదార్చారు. సచివాలయ సిబ్బంది నాగశంకర్ ,చిరంజీవి, రాధమణి, ప్రశాంత్, గణపతి, నాగేంద్ర, కళావతి, రాములమ్మ, వలంటీర్లు పాల్గొన్నారు.

రగ్గుల పంపిణీ



టిక్రపడలో వృద్ధులకు రగ్గులు పంపిణీ చేస్తున్న నాయకురాలు నిర్మల

ముంచంగిపుట్టు: మండలంలోని పనసపుట్టు పంచాయతీ టిక్రపడ గ్రామంలో వృద్ధులకు రగ్గులను గురువారం అరకు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ మహిళ నాయకురాలు కమ్మిడి నిర్మల అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నడు లేని విధంగా ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై అవగాహన కల్పించారు. అనంతరం నిర్మలను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. నేతలు వెంకట్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పథకం పనులు ప్రారంభం



ఊబలుగరువులో నీటి పథకం పనులు ప్రారంభిస్తున్న నేతలు

జి.మాడుగుల: మండలంలో సింగర్బ గ్రామ సచివాలయ పరిధిలో ఊబలగరువు గ్రామంలో జల్‌జీవన్ మిషన్ ద్వారా మంజూరైన తాగునీటి పథకాన్ని గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు చిట్టిబాబు, గంగరాజు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పాంగి రామకృష్ణ ప్రారంభించారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఎంపీ మాధవి ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు కావడంతో బోరు నిర్మాణ పనులు చేపడతున్నట్టు వారు చెప్పారు. తాగునీటి పథకానికి రూ.7.50లక్షలు మంజూరైనట్టు తెలిపారు. వార్డు సభ్యులు చిపిరమ్మ, చిన్నబ్బాయి, నాయకులు అరుణ్, నూకరాజు, చిట్టిబాబు, సూరిబాబు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రైతన్నకు అండగా ఆర్‌బీకేలు



అడుగులపుట్టు రైతు భరోసా కేంద్రం



దేశానికి వెన్నుముకగా నిలిచిన రైతులకు అండగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిలుస్తోంది.వ్యవసాయాన్ని పండగా మార్చేసింది. విత్తు నుంచి విక్రయం వరకు ప్రభుత్వమే బాధ్యతగా తీసుకొంది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నదాతను ఆదుకునేందుకు అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి తీసుకొచ్చారు. రైతు భరోసా ద్వారా పెట్టుబడి అందించి సాగుకు ప్రొత్సాహం కల్పిస్తున్నారు. రైతు భరోసా కేంద్రాలను నిర్మించి, అన్నదాతకు అన్ని సేవలను అందిస్తున్నారు. ప్రస్తుతం ఆర్బీకేలు అన్నదాతకు భరోసా కేంద్రాలుగా మారాయి. రైతులు చెంతకే సేవలందుతుండడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదే కదా అభివద్ధి అని గర్వంగా చెబుతున్నారు.

పెదబయలు : గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి కనీస ప్రాధాన్యత కరువైంది. విత్తనాలు, ఎరువుల కోసం, సాగు, పంట విక్రయాల కోసం తీవ్ర ఇబ్బందులు పడేవారు. విత్తనాల కోసం పోరుగు రాష్ట్రమైన ఒడిశా వెళ్లాల్సి వచ్చేది. నకిలీ విత్తనాలు, ఎరువులతో పాటు దళారుల బెడదతో నానా అవస్థలు ఎదుర్కొన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసింది. సాగుపై రైతులకు ప్రోత్సాహం కల్పిస్తోంది. రైతు భరోసా పథకం ద్వారా అన్నదాతకు పెట్టుబడి సాయం అందిస్తోంది. రైతు భరోసా కేంద్రాలు అందుబాటలో తీసుకొచ్చి అన్నదాత చెంతకే సేవలు అందుతున్నాయి.ప్రభుత్వం పంట సేకరణ కేంద్రాలను ఏర్పాటుచేసింది. విత్తనం మొదలు పంట అమ్మకం వరకు సూచనలు, సలహాలను రైతులకు ఇస్తున్నారు. పంట రుణాలు, ఇన్‌స్రూ గిట్టుబాటు ధర కల్పించేలా ఈ రైతు భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయి. మండలంలోని రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించే లక్ష్యంగా రాగులు కొనుగోలు కేంద్రాలు నుంచి కొనుగోలు చేస్తోంది.

- అడుగులపుట్టు ఆర్‌బీకే పరిధిలో 25 గ్రామాలకు చెందిన సుమారు 600 రైతులు ఉన్నారు.
- లింగేటి, బోంగరం ఆర్‌బీకే పరిధిలో 40 గ్రామాలకు చెందిన సుమారు 850 మంది రైతులున్నారు.
- గోమంగి, గుల్లేలు ఆర్‌బీకే పరిధిలో 30 గ్రామాలకు చెందిన సుమారు 725 మంది రైతులున్నారు.
- పెదకోడాపల్లి ఆర్‌బీకే పరిధిలో 28 గ్రామాలకు చెందిన సుమారు 632 మంది రైతులున్నారు.
- కిమిడిపల్లి ఆర్‌బీకే పరిధిలో 22 గ్రామాలకు చెందిన సుమారు 548 మంది రైతులున్నారు.
- గుండాపల్లి ఆర్‌బీకే పరిధిలో 18 గ్రామాలకు చెందిన సుమారు300 మంది రైతులున్నారు.
- రూఢకోట ఆర్‌బీకే పరిధిలో 21 గ్రామాలకు చెందిన సుమారు 458 రైతులు ఉన్నారు.
- జామిగుడ ఆర్‌బీకే పరిధిలో 19 గ్రామాలకు చెందిన సుమారు 355 మంది రైతులున్నారు.
- సీతగుంట ఆర్‌బీకే పరిధిలో 11 గ్రామాలకు చెందిన సుమారు 287 మంది రైతులున్నారు.
- సీకరి ఆర్‌బీకే పరిధిలో 18 గ్రామాలకు చెందిన సుమారు 260 మంది రైతులున్నారు.



మండలం : పెదబయలు

- పంచాయతీలు - 23
- గ్రామాలు -380
- రైతు భరోసా కేంద్రాలు- 12
- అందుబాటులో ఉన్నవి- 5
- రైతుల సంఖ్య -14,189
- ఈ-క్రాప్ నమోదైన రైతులు-14,189
- ఐదు విడతల్లో ప్రభుత్వం అందించిన రైతు భరోసా రూ.67కోట్లు
- 672.30 క్వింటాళ్ల వరి విత్తనాలు పంపిణీ
- 200 మంది రైతులకు ఎరువులు పంపిణీ
- 300 క్వింటాళ్ల రాజ్మా విత్తనాలు పంపిణీ
- ఒక్కో ఆర్బీకే అంచనా వ్యయం రూ.21.8 లక్షలు,
- ఆర్బీకేల నిర్మాణానికి ప్రభుత్వ సాయ రూ.2.61 కోట్లు

ఆర్బీకేల సేవలివీ

ఆర్బీకేల ద్వారా ప్రభుత్వం రాయితీపై ఎరువులు, విత్తనాలు, పురుగు మందులతో పాటు వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు వంటివి అందిస్తోంది. ఇన్పుట్ సబ్సిడీలు, కౌలు రైతు కార్డుల జారీ, వాటి ద్వారా రుణాల మంజూరుకు సిఫార్సు, పంటల బీమాలో - క్రాప్, ఈకేవైసీ నమోదు తదితర సేవలందుతున్నాయి.రైతులకు రుణాలు. ఆర్థిక అక్షరాస్యతపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. కాల్ సెంటర్ ద్వారా రైతులకు సూచనలు, సలహాలు అందిస్తున్నారు. ఆర్బీకేలో ఉన్న కియోస్క్ యంత్రాల ద్వారా రైతులకు పూర్తి సమాచారాన్ని అందిస్తున్నారు. క్లస్టర్ హైరింగ్ సెంటర్ల ద్వారా వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల పంపిణీ జరుగుతోంది. సబ్సిడీపై ట్రాక్టర్లు, టిల్లర్లు అందజేస్తోంది.

అండగా ప్రభుత్వం



నాకు ఉన్న ఎకరం పొలంలో రాగులు సాగు చేశాను. పండించిన పంటను ఆర్బీకేల్లో విక్రయించాను. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేసింది. టీడీపీ ప్రభుత్వం హయాంలో వ్యవసాయాన్ని కనీసం పట్టించుకోలేదు. చాలా ఇబ్బందులు పడ్డాం. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక జగనన్న ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటోంది. సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు, యంత్రాలు అందించడం ఆనందంగా ఉంది.

– అప్పారావు, రైతు, గోమంగి

ఆనందంగా ఉంది



నాకు ఉన్న కొద్ది పాటి పొలంలో రాగులు సాగు చేస్తున్నాను. ప్రభుత్వం అందించిన విత్తనాలు వేసి పంట పండించాను. చేతికందిన పంటను వ్యవసాయాధికారుల సూచనల మేరకు ఆర్బీకేలో విక్రయించాను. నేను ఊహించని దాని కంటే ఎక్కువ గిట్టుబాటు ధరను ప్రభుత్వం కల్పించి కొనుగోలు చేసింది. చాలా ఆనందంగా ఉంది. రైతులకు అండగా ప్రభుత్వం నిలుస్తోంది. జగనన్నకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

– చంద్రమ్మ, రైతు, గోమంగి

అందుబాటులో అన్ని రకాల సేవలు



ఆర్బీకేల ద్వారా రైతులకు అందుబాటులో అన్ని రకాల సేవలు అందిస్తున్నాం. ప్రస్తుతం కిలో రాగులు రూ .38.46 ధరతో రైతు భరోసా కేంద్రాల్లో కొనుగోలు చేస్తున్నాం. పంట సేకరణ గిట్టుబాటు ధరను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వ్యవసాయ సిబ్బంది ద్వారా రైతులకు పంటల సాగుపై సూచనలు, సలహాలు అందిస్తున్నాం. ఆర్బీకేల ద్వారా అన్నిరకాల సేవలందిస్తున్నాం.

– ఎ. శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి. పెదబయలు మండలం



సీకరి ఆర్‌బీకే ప్రారంభిస్తున్న అరకు ఎమ్మెల్యే పాల్గుణ



సీతగుంట ఆర్‌బీకే నుంచి విత్తనాలు అందజేత



ఆర్‌బీకే నుంచి ఎరువులు అందజేస్తున్న సిబ్బంది



గంపరాయి ఆర్‌బీకే వద్ద రైతులు, అధికారులు, సిబ్బంది



ఆర్‌బీకేలో అందుబాటులో ఉన్న కియోస్క్ మిషన్

సీఎం జగన్‌తో సంక్షేమం సాధ్యం



ఎం.భీమవరంలో బుక్‌లెట్‌ను ప్రదర్శిస్తున్న ఎంపీపీ రమేష్, ఇతర నేతలు



కొత్తపాలెంలో బుక్‌లెట్లు ప్రదర్శిస్తున్న ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ బాలయ్య, నేతలు



పెదలువ్వాసింగిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీటీసీ సన్యాసిదొర



ఎన్ఆర్ పురంలో పథకాలను వివరిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు స్వామి, ఎంపీటీసీ మితుల



కూనవరంలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ప్రజాప్రతి నిధులు, నాయకులు



గంగవరం మండలం జడేరులో సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శిస్తున్న నేతలు

కొయ్యూరు: వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ఈ సంరద్భంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు, నాయకులు పార్టీ జెండాను, ప్రభుత్వ పథకాల వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరిస్తున్నారు. పల్లె నిద్ర చేస్తున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా, పార్టీలకతీతంగా పథకాలు అందజేస్తోందన్నారు. కొయ్యూరు మండలం ఎం.భీమవరంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయాలు సేవాలయాలకు గ్యారేజీలు నిలిచాయన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు జె.బాబులు, జేసీఎస్ కన్వీనర్ సుధాకర్, సర్పంచ్‌లు సువర్ణ, రమేష్, ఉప సర్పంచ్ ముక్త, నాయకులు సత్యనారాయణ, దొర, సహదేవ్, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: కంద్రుం పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, ఎంపీటీసీ సభ్యురాలు పద్మ, పీపీసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మొద్దు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షుడు గణపతి, జగ్గు నాయుడు, సర్పంచ్ హరి, నాయకులు శ్రీరాములు, వినోద్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: ఎన్.ఆర్.పురంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆర్.స్వామి, ఎంపీటీసీ సభ్యురాలు మితుల, సర్పంచ్ అప్పారావు, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.లక్ష్మణరావు, నాయకులు కోటమ్మ, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: లువ్వాసింగిలో ఎంపీటీసీ సభ్యులు జి.సన్యాసిదొర, కె.చిన్నారావు, ఉపసర్పంచ్ జి.గణపతి, కన్వీనర్లు ఎల్.కల్యాణం, పండుదొర, సూర్యప్రకాశ్‌నాయుడు, నాయకులు ఈశ్వరపడాల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: కొత్తపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ పి.బాలయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఎం.రవి, సర్పంచ్ సోమరత్నం, వైస్ ఎంపీపీ శారద, ఎంపీటీసీ సభ్యురాలు రాజులమ్మ, నాయకులు గణబాబు తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: కోనలోవలో జరిగిన కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ ఎన్.మోహన్, సర్పంచ్ బి.అర్జమ్మ, నాయకులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: చినమట్టపల్లిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పి.రామారావు, ఈవోపీఆర్డీ పి.వెంకటేశ్వర్లు, జేసీఎస్ ఇన్‌చార్జి బి.సత్యనారాయణ, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిషన్ సభ్యుడు సీహెచ్.బాలు, సొసైటీ చైర్మన్ ఎం.మురళీ, కన్వీనర్లు ఎం.సత్తిబాబు, జయరాజ్, ముత్యాలరావు, కాంతారావు, వెంగళరావు, బాలరాజు తదితరులున్నారు.

కూనవరం: కొండ్రాజుపేటలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు జి.విజయ, జేసీఎస్ ఇన్‌చార్జి మరియాదాసు, సర్పంచ్ కె.లక్ష్మి, నాయకులు బాబు, భరతమూర్తి, కన్వీనర్ శ్రీను, బాలరాజు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: జడేరులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం, కన్వీనర్ అప్పలరాజు, వైస్ ఎంపీపీ గంగాదేవి, కో-ఆప్షన్ సభ్యుడు ప్రభాకర్, బాబ్జి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

హుకుంపేట: మండలంలోని పాతకోట పంచాయతీ సోడ గ్రామంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ గురువారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నిరంతరం గ్రామాల్లో పర్యటించి, సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు.

గిరిజనులతో కలిసి బస చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, మండల పార్టీ అధ్యక్షుడుకొండబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండలరావు, సర్పంచ్ పాటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పల్లెనిద్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం

గ్రామ వలంటీర్లకు నియామక పత్రాలు

గూడెంకొత్తవీధి: మండలంలోని ఇటీవల ఎంపికైన గ్రామ వలంటీర్లకు నియామకపత్రాలను ఎంపీపీ బోయిన కుమారి గురువారం అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు.ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈవోఆర్డీ పాపారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీవో ఉమామహేశ్వరరావు సమావేశం నిర్వహించి, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా చేయాలని, స్థానికులకు తెలియజేయాలని సూచించారు.

చిమిడిపల్లిలో భూసర్వే

అనంతగిరి: మండలంలోని భీంపోల్ పంచాయతీ చిమిడిపల్లి భూముల్లో ఫారెస్ట్, రెవెన్యూశాఖ గురువారం జాయింట్ సర్వే నిర్వహించింది. గిరిజనులకు, భూస్వాములకు గ్రామకంఠం భూములపై వివాదం తలెత్తడంతో ఇటీవల మండలంలో జరిగిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలోని గిరిజనులు సర్వే నిర్వహించి, రక్షణ కల్పించాలని విన్నవించారు. దీనిపై కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలతో సర్వేయర్ మోహన్‌రావు, ఫారెస్ట్‌శాఖ అధికారులతో కలిసి జాయింట్ సర్వే నిర్వహించారు. పూర్తిస్థాయిలో రికార్డులు లేకపోవడంతో జిల్లా స్థాయి రికార్డులను తీసుకువచ్చి సర్వే చేస్తామని అధికారులు వెల్లడించారు.

అనంతరం గిరిజనుల తరపున జడ్పీటీసీ గంగరాజు అధికారులతో మాట్లాడారు. గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. సర్వేయర్లు తేజశ్వరరావు, బాలకృష్ణ, ఫారెస్ట్ సెక్షన్ అధికారి సురేష్ తదితరులున్నారు.

జనవరిలో తుది ఓటర్ల జాబితా

జేసీ శివశ్రీనివాస్

చింతపల్లిరూరల్: తుది ఓటర్ల జాబితాను జనవరిలో ప్రకటించాలని జేసీ శివశ్రీనివాస్ తెలిపారు. చింతపల్లి, గూడెం కొత్తవీధి, కొయ్యూరు మండలాల బూత్ లెవల్ అధికారులతో గురువారం చింతపల్లిలో ఓటర్ల జాబితాపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాను పక్కాగా రూపొందించాలన్నారు. జాబితాలో డబుల్, మల్టిపుల్ ఎంట్రీలు ఉండరాదని తెలిపారు. పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని చెప్పారు. సమయం తక్కువగా ఉన్నందున బీఎల్‌వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి తహసీల్దార్ లచ్చపాత్రుడు, జీకే వీధి తహసీల్దార్ ప్రసాద్ పాల్గొన్నారు.

బాధితులకు అండగా ప్రభుత్వం

రాజవొమ్మంగి: మండలంలోని వాతంగి సర్పంచ్ భీంరెడ్డి శుభలక్ష్మికి గురువారం ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబులు రూ. 2 లక్షల చెక్కును అందజేశారు. సర్పంచ్ భర్త భీంరెడ్డి నాని ర్యాబిస్‌తో మృతి చెందిన సంగతి తెలిసిందే. పార్టీకు ఎంతో సేవ చేసిన నాని మృతి చెందడం పార్టీకు తీరని లోటని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తెలిపారు. విషయాన్ని సీఎం జగనన్న దృష్టికి తీసుకొని వెళ్లడంతో సాయం అందజేసినట్టు వారు తెలిపారు.బాధితులకు అండగా ప్రభుత్వం నిలుస్తోందన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

ఘనంగా సాయిబాబా జన్మదిన వేడుకలు

సీలేరు: సత్యసాయిబాబా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీలేరు ఆంజనేయస్వామి ఆలయంలో ఈ వేడుకలను నిర్వహించి అర్చకుడు ప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు గీతాలాపన చేశారు. అనంతరం భారీ అన్నసమారాధన జరిగింది.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

పాడేరు రూరల్ : మద్యపానం, దూమపానం వంటి చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని పాడేరు ఎస్‌ఐ లక్ష్మణరావు సూచించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు గురువారం పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. మత్తు భారిన పడిన వారి ఆరోగ్య పరిస్థితులు, వారి కుటుంబాలు ఏ విధంగా ఉన్నాయో వివరించారు. విద్యార్థులు తమ కెరీర్‌పై దృష్టి సారించాలన్నారు. ఎస్‌ఐ సంతోష్‌కుమార్, ప్రిన్సిపాల్ రమాదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేగవంతంగా గృహ నిర్మాణాలు

డుంబ్రిగుడ: గుంటగన్నెల పంచాయతీ డొమంగి గ్రామంలో గురువారం ఘనంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ డీఈ రాజుబాబు, ఏఈ కృష్ణారావు గ్రామంలో నిర్మాణంలో ఉన్న గృహాలను సందర్శించి, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సర్పంచ్ మొతిలాల్ తదితరులున్నారు.

గూడెంకొత్తవీధి: గృహ నిర్మాణ శాఖ ఏఈ ముక్కలి వినయ్, అధికారులు గ్రామంలో నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ 2227 మందికి గృహాలు మంజూరయ్యాయని, త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. సర్పంచ్ కొర్రా సుభద్ర, అరుణ్‌లున్నారు.